
ఏ పుస్తకం తెరిచినా ఓ మోహినీ పిశాచం అట్టమీద - తిండీ బతుకూ పరమార్థమూ అంతా అదే అయినట్లు రచనలు - ఇవిగాక వేలమాశిగలో సుప్తాస్తికలు - శవసాహిత్యం రతి సాహిత్యమేనా గతి?

"నేను నా చిన్నతనంలో మా తాతగారితో కలిపి శ్మశానానికి వెళ్ళాను. ఆయన అక్కడే వుండి పోయాడు. నేను తిరిగి వచ్చేశాను" అన్నాడట ఒక పెద్దమనిషి.

# వీరబాహుడితో ముఖాముఖి

మధురాంతకం రాజారాం



మా తాతగారు నేను పుట్టక ముందే వల్లకాటికి వేంచేశారు. అందువల్ల ఆయన ద్వారా నాకు శ్మశాన సందర్శన భాగ్యం లభించే అవకాశం లేకపోయింది. నేను రుద్రభూమికి వెళ్ళింది కన్నారావుతో కలిసి.

కన్నారావును నేను నా మిత్రుడని చెప్పకోను. ఎందుకంటె నా పట్ల అతడికున్నది గురుభావం. "నేను మీ శిష్యుడివంటివాణ్ణి స్వామీ!" అని అతడే యెన్నోసార్లు నాతో అని వున్నాడు. కానీ చూస్తూ చూస్తూ అంతటి భారీసైజు మనిషిని నా శిష్యుడని యెలా చెప్పకోగలను? అందుకు తగిన యూనిఫారమ్ దుస్తులు తొడిగి వదిలిపెడితే అసలు సిసలు డి. యస్. పి.లా వుంటాడు కన్నారావు. ఆకార పుష్టిలో మాత్రమేగాదు ఆర్థిక సౌష్టవ రీత్యాకూడా అతడు విశిష్టుడే. టౌనులో అతడికి మూడిండ్లున్నాయి; పది రిక్షాబళ్ళు అద్దెకు తిరుగుతున్నాయి. ఎక్కడో పల్లెలోవున్న పొలాలపైన వచ్చే గింజలు అతడి భోజనానికి సరిపోతాయి.

పెట్టి పుటిన అదృష్టంలోను. డబ్బులు సంపాదించడంలోను, సుఖంగా జీవించ గలగడంలోనూ నిస్సం దేహంగా గురుత్వం అతడిదే! ఎటొచ్చీ నేనంతో, యింతో వ్రాతగాణ్ణి. అప్పటికేదేదో అతి మానుషమైన పనైనట్టు నేను కనిపించి నప్పుడల్లా "మేషుడుగారూ! సునాయా సంగా యెలా రాసి పారేస్తారండీ మీరు?" అంటూ ఆశ్చర్యపడిపోతుంటాడు కన్నా రావు. ఒకసారి "అదెంతపని లేవోయ్ కన్నారావ్! వ్రాయ గలిగిన పేనా ఒకటి చేతిలో వుండాలి, అందులో సిరా వుండాలి. ఎవరైనా రాసి పారెయ్యవచ్చు" అన్నాను. "ఏంమాటలెండి! ట్రైచేసి చూచి వుండక పోతే నేనూ అలాగే అనుకునేవాణ్ణి. తిండి పోతు సుబ్బారాయుడు లేడటండీ! వాణ్ణి గురించి మీకు తెలిసేవుండాలి. పాపిష్టి ముండావాడు! ఎరువులన్నీ బ్లాకులో తెగ లేశాడా. చక్కెర బస్తాలు గిడ్డంగి దగ్గరే మారుబేరానికి అమ్మేశాడా. ఆ మధ్య ఆటో రిక్షాలు కొని సైకిలు రిక్షావాళ్ళ నోళ్ళల్లో దుమ్ము గొట్టాలనికూడా చూశాడు. వాడి పైన ఓ కరపత్రం వేయాల్సి వచ్చింది. తెల్లవారుఝామున మూడుగంటలదాకా ప్రయత్నించా ననుకోండి! ఒక గీత ముందుకు సాగితే ఒట్టు...."

చచ్చానురా బాబో అనుకున్నాను. ఈ కన్నారావు కరపత్రాలు, ఆకాశరామన్న ఉత్తరాలు మొదలైనవి వ్రాసేవాళ్ళకున్నూ, కథలు, నవలలు మొదలైనవి వ్రాసేవాళ్ళ కున్నూ స్వభావంలో తేడా ఏమీ ఉండదని భావిస్తున్నట్లున్నాడు!

"ఏదైనా రాయాలంటే దండిగా చదవా లోయ్ కన్నారావ్" అనేవాణ్ణి.

"అబ్బో, అబ్బో! నేను చదవని పుస్త కాలా! చంద్రయ్య అంగడంతా ఖాళీ చేసే శానే?" అనేవాడు కన్నారావు.

"ఏదీ? మీ యింట్లో పుస్తకమన్న వస్తువు ఎక్కడా కనిపించదే!" మొదటి సారిగా ఆ మాట విన్నప్పుడు విస్తుపోతూ అడిగాను.

"అబ్బే, అవన్నీ తెచ్చి ఇంట్లో ఎక్కడ పెట్టుకుంటామండీ? అదేమైనా అయ్యేపనా, పొయ్యేపనా! చదవడమున్నూ యిచ్చేయ డమే! రోజుకొకటి చొప్పున తెచ్చుకుంటూ వుంటాను...."

'అయ్యో కన్నారావూ!' అనుకుంటూ మనసులోనే జాలిపడి "అయితే దాన్ని అంగడనకూడదమ్మా! లైబ్రరీ అనాలి" అంటూ సవరించాను.

కన్నారావు ఒక్కపెట్టున నవ్వాడు — "ఊహూ. చంద్రయ్యదగ్గర ఆ పప్పులేమీ ఉడకవండోయ్ గురువుగారూ! ఉచితంగా మీకు పుస్తకాలిస్తే యిక చంద్రయ్య బట్ట తడిపి కడుపుపైన వేసుకోవలసిందే! చెవులు నులిమి ముందుగా అద్దెడబ్బులు వసూలు చేసుకుని, ఆ తర్వాత అతను పుస్తకం చేతికిస్తాడు...."

నేను పల్లెటూరి వాణ్ణి. అడపా దడపా ఎప్పుడో పట్టణానికి వెళ్తుంటాను. పట్నంలో వున్న నాలుగైదు పుస్తకాల షాపులూ నాకు పరిచితమే. కానీ ఈ చంద్రయ్య ఎవరో, అతని పుస్తకాల దుకాణం ఎక్కడుందో నాకు తెలియదు. ఎప్పుడైనా తీరిక దొరికినప్పుడు అక్కడికి వెళ్ళాలని అనుకుంటూ వుండేవాణ్ణి. ఎవరు చూచారు? ఏ పుట్టలో ఏ పాముందైనా వుండొచ్చు.

నాలోని రచయిత పట్ల కన్నారావుకు తిరుగులేని గురి ఏర్పడి వుండడానికి కారణ ముందని చూశావా, అది చాల విచిత్రమైనదే నని చెప్పాలి. ఇరవయ్యేళ్ళ క్రితం లోకా నికి నా కళ్ళు విచ్చుకుంటూ, విచ్చుకుంటూ వున్న రోజుల్లో నేనొక నాటకం వ్రాశాను. తరువాత కాలంలో అలాంటి నాటకం వ్రాసినందుకు సిగ్గుపడ్డాననుకోండి! ఆ విష

## గాథావళి :

### ప్రధాని - చపాతీలు


లాల్ బహదూర్ శాస్త్రి ప్రధానిగా వున్నప్పుడు పార్లమెంట్ సభ్యుడు వొకరు ఆయనను చూడడానికి వెళ్ళారు. ఇంట్లో లాల్ బహదూర్ నవ్వారు మంచంమీద కూర్చున్నారు. క్రింద నేల మీద కూర్చున్న శ్రీమతి లలిత భర్తకి చపాతీలుకాల్చి యిస్తోంది. లాల్ బహ దూర్ వాటిని తింటూ భార్యతో చపాతీల రుచి గురించి చర్చిస్తున్నారు.



ఆ "దృశ్యం" చూసి యెంతో ఆనం దించిన ఆ పార్లమెంట్ సభ్యుడు "అంతా బాగానే వుంది కాని, ఒక దేశానికి ప్రధానిగావున్న మీరు సామాన్యుడిలా వ్యవహరించడం బాగాలేదు" అన్నాడు.

దానికి లాల్ బహదూర్ "నేను ఒక దేశానికి ప్రధాని అయిన మాట నిజమేకాని, యిలా భార్య స్వయంగా "వండి వడ్డిస్తున్న" చపాతీలు తినే అదృష్టం ఏ దేశపు ప్రధానికి వుందో చెప్పండి" అన్నాడు.

— బోడపాటి కృష్ణవేణి



## గాథావళి :

### దుగ్గిరాల చమత్కారం

ఒకసారి దుగ్గిరాల గోపాల కృష్ణయ్య గారు రైల్లో విజయవాడ నుంచి చీరాల ప్రయాణం చేస్తున్నారు. అదే రైల్లో వున్న. గాంధీజీ (కాంగ్రెసు) అంటే పడని ఒక యువకుడు గాంధీజీని అవహేళన చేస్తూ "ఈ గోచిపాత రాయుడు స్వాతంత్ర్యాన్ని తెస్తాడా! అది ఆయనకు సాధ్యమా! కాంగ్రెసువాదులు యింతకాలం నుంచీ కొట్టుకున్నా స్వాతంత్ర్యం రాలేదు. బ్రిటిషు ప్రభుత్వం వీళ్ళకి తగిన శాస్తి చేస్తుంది." అని దురుసుగా మాట్లాడసాగాడు. ఇదంతా వింటున్న "ఆంధ్రరత్న" దుగ్గిరాల చిరునవ్వు నవ్వి "నాయనా నీకు వివాహ మయిందా?" అని అడిగాడు. "ఆ అయింది" అన్నాడా యువకుడు. "ఎంతకాల మయింది?" అడిగాడు దుగ్గిరాల. "నీ కెందుకు?" దురుసుగా అన్నాడా యువకుడు. "బాబూ నేను పెద్దవాణ్ని అడగటంలో తప్పు లేదన్నాడు "ఆంధ్రరత్న." చెప్ప మన్నారు తోటి ప్రయాణీకులు. వాళ్ళకు అసలు విషయం అంతు చిక్కటంలేదు. సరే మూడు సంవత్సరాలు" అని చెప్పాడు ఆ యువకుడు. "పిల్లలెంతమంది" అడిగాడు దిగ్గిరాల. "ఇంకాలేరు" జవాబిచ్చాడు ఆ యువకుడు. మళ్ళీ చిరునవ్వు నవ్వి ఈ విధంగా అన్నాడు దుగ్గిరాల. "మీ తాత మీ నాన్నను కన్నాడు. మీ నాన్న నిన్ను కన్నాడు. ప్రస్తుతం నీవు అదే ప్రయత్నంలో వున్నావు. అది సరే చేతులోవున్న పనిని నీవు మూడు సంవత్సరాలనుంచి చేయలేకపోయావే! మరి, రవి అస్తమించని సకల శస్త్రాస్త్ర సంపన్నమైన బ్రిటిషు సామ్రాజ్యాన్ని గెలవటమంటే మాటలా బాబు" అని దుగ్గిరాల గోపాల కృష్ణయ్య అనేసరికి అంతా గొల్లున నవ్వారు. ఇంకా రెండు స్టేషన్లు అవతల దిగవలసిన ఆ యువకుడు సిగ్గుతో తల యెత్తలేక ప్రక్కస్టేషనులోనే దిగిపోయాడు పాపం.!

—బొల్లేపల్లి మధుసూదనరాజు

యం యిక్కడ అప్రస్తుతం. కన్నారావు ఆ నాటకంలో ఓ చిన్న వేషం వేశాడు. ఆ పాత్రకున్న ఒకటి రెండు డైలాగ్సునూ మోతగా వప్పజెప్పి కరతాళ ధ్వనులు పుచ్చుకున్నాడు. ఆ క్షణం నుంచీ నేనొక మహా రచయితనన్న అభిప్రాయం అతడిలో జితించిపోయింది. అంతకు మించి యిటీవలి కాలంలో పత్రికల్లోపడ్డ రచనల్ని గానీ, అచ్చయిన పుస్తకాలను గానీ అతడు చూసిన పాపాన పోయినట్టులేదు!

ఎప్పుడెదురైనా కుశల ప్రశ్నలు పూర్తి కాగానే అతడు తప్పనిసరిగా అడిగే ప్రశ్న-" గురువుగారూ! మీరింకా ఆ యింట్లోనే అద్దెకున్నారా?"

"అదే యిల్లు. అదే సంపాదన. అదే సంసారం మార్పేమీలేదు" అంటాను.

కన్నారావు నొచ్చుకుంటాడు. "ఇది పని గాదండీ గురువుగారూ! మీరేం లాభం లేదండీ! మీకంటే ఒక తరం వెనకాల పుట్టిన రైటర్లు ఎలా బ్రతుకుతున్నారో తెలుసా మీకు! ఒకాయన కాపురంమూడంతస్తుల మహల్‌లోనట! ఇంకొకాయన కారుల్లోనేగానీ నేలపైన తిరగడట...."

బహుశా వాళ్ళెవరో సినిమాలకు వ్రాసే వాళ్ళయి వుండాలి. లేదా తెలుగు తప్పించి మరో భాషలోనైనా వ్రాస్తూ వుండాలి. ఆ వివరాల జోలికి వెళ్ళాలన్న ఆసక్తి నాకు లేదు. అందువల్ల "ఆ విశేషాలన్నీ నీకెలా తెలిశాయి బాబూ?" అని అడిగాను.

"చంద్రయ్య చెప్పాడులెండి! అతడికీ విషయాలన్నీ కొట్టిన పిండి!"

"అలాగా! ఆ చంద్రయ్య నొకసారి చూపినా బాగుండిపోవును...." అంటూ చిరకాల వాంఛను మళ్ళీ ఒకసారి బయట పెట్టాను.

"ఎప్పుడో ఎందుకూ? ఇప్పుడే వెళ్దాం పదండి!"


నేను చంద్రయ్య షాపుకు వెళ్ళడం అలా కుదిరింది.

ఇదివరకు నేనెన్నోసార్లు బలాదూర్లు తిరిగిన మెయిన్ బజారులోనే వుంది చంద్రయ్య షాపు. కానీ తీరా కన్నారావు తీసుకొచ్చి వదిలిపెట్టేదాకా, అక్కడ యిలాంటిషాపు ఒకటి వున్నట్టు నాకు తెలియకపోవడమే విచిత్రం. ఆ కొట్టు చాలా యిరుకుగా, ఒక గొందిలా వుండడమే యిందుకు కారణంకావచ్చు. పైపెచ్చు చంద్రయ్య తన పుస్తకాల వ్యాసంగం లోకుల కందరికీ తెలియవలసిన అవసరం లేదనుకున్నాడేమో, కొట్టుకడ్డంగా ఒక గోనెపట్ట తెరగా కట్టేశాడు. తెర తొలగిస్తే కొట్టు ఒక పాతాళబిలంలా కనిపిస్తుంది. సంతలో టోకుగా కూరగాయలు కొని, లూజుగా లారీలోపోసి, తరువాత యిచ్ఛ వచ్చినట్టుగా బుట్టలకెత్తినట్టు సైజు, సబ్జక్టు అన్న పట్టింపులులేకుండా అక్కడ పుస్తకాలు స్టాండుల్లో కుప్పబడివున్నాయి. పుస్తకాలు పాతగిల్లిన కొద్దీ అదొకరకం వాసన పుట్టుకొస్తుంది. అలాంటి వాసనతో అదొక చిన్నగిడ్డంగిలా వుంది.

"పిల్చుకొచ్చేశానోయ్ చంద్రయ్యా! చెబుతుండే వాణ్ణిగా. వీరే గురువుగారూ." అంటూ పేరుతో సహా నన్ను పరిచయం చేసి పెట్టాడు కన్నారావు.

"అలాగా! రండిసార్, కూచోండి" అంటూ వినయంగా లోపలికి ఆహ్వానించాడు చంద్రయ్య.

కూచోమన్నాడేగానీ, పుస్తకాల స్టాండుల మధ్య గనుక నేను కుర్చీ వేసుకుని కూచుంటే, తరువాత లోపలికి బయటికి రాకపోకలు బంద్ైపోయేటట్టున్నాయి.






అంచేత నిల్చునే చేతికి దొరికిన పుస్తకాన్ని పైకితీసి చూడసాగాను.

కాఫీ గ్లాసుతో దగ్గరికొచ్చేశాడు చంద్రయ్య. "పుస్తకాలు చూస్తున్నారా సార్! చూడండి. మీకు పనికొచ్చేవి కూడా వుండేవుండొచ్చు. నిజం చెబుతున్నాను సార్! మీకు చాలా పేరుంది. పుస్తకాల కొనుగోలుకు వెళ్ళినప్పుడల్లా అక్కడివాళ్ళు మిమ్మల్నిగురించి అడగడమే! గంటా గవర్రాజని ఓ పబ్లిషరున్నాడు సార్! అతడి టర్నోవరు లక్షల్లో వుంటుందిలెండి! అతడైతే యెలాగైనా మీ చేత ఓ పుస్తకం రాయించి పెట్టమని నత పోరుతున్నాడు సార్!"

"ఏదీ? ఆ గంటా గవర్రాజు పుస్తకాలిక్కడున్నాయా?" అన్నాను

"ఇదిగో, ఈ రెండు వరసల నిండుకూ అవే! అంతా వందల లెక్కల్లోనే కొనుగోలు. మాకు వంద డెబ్బయి అయిదుకు పడుతుంది. మేము డజనుకు పదిహేను గిట్టుబాటయ్యే టట్టుగా అమ్మకం చేస్తాం."

"మరైతే ఈ పుస్తకం మీది రేటుకూ, మీ హోల్ సేల్, రిటైల్ రేట్లకూ సంబంధం వున్నట్టు లేదే!" అన్నాను.

"ఇహిహీ...." అన్నాడు చంద్రయ్య. "ఈ వ్యాపారంలో చాలా లొసుగులున్నాయండీ గురువుగారూ! అదిగో, ఆ అటక పైనవున్న పుస్తకాలనైతే మేము వీశల లెక్కలో కొంటాం. పోనీ, ఇవి చూడండి! లైబ్రరీ యెడిషన్లకంటే అందంగా లేవూ! ఇవి నాకు అరవై పర్సెంటు కమీషను పైన దొరికాయి...."

పాత పుస్తకాల వాసన కాఫీ ప్రభావం, చంద్రయ్య చెప్పిన వివరం ఈ మూటిల్లో ఏది కారణమో చెప్పలేను. నాకు స్వల్పంగా తల తిరుగుతున్నట్టుంది.

కాటునీ శాకినీ, ఢాకినీ పిశాచాలను గురించి నేను వినివున్నాను. ప్రత్యక్షంగా చూసే అవకాశం చంద్రయ్య కొట్టులోనే లభించింది. ఏంలేదు ఓ పుస్తకం తియ్యి. ముఖపత్రంవైపు చూడు. కామినీ పిశాచం వచ్చి ని కనుపాపలో నిలుస్తుంది. నన్ను చూడు, నా అందంచూడు" అన్నట్టుగా, ఓ మోహినీ పిశాచం బట్టలు విప్పుకుని పైకి వచ్చేస్తున్నట్టే వుంటుంది. తలలు విరబోసుకున్న జీబుదెయ్యాలు, బట్టలో ఒళ్ళు దాచుకొని మిట్టపళ్ళుమాత్రం ముందుకుచాపే ముసుగుదయ్యాలు. తల పుర్రెలు, కంకాళాలు, నెత్తురు మడుగులో శవాలు. పెట్టె తియ్యి—శవం! గదిలో ప్రవేశించు శవం!

చేసిన పాపం చెప్పుకుంటే పోతుందంటారు. నేనొకటి రెండు పుస్తకాలు తెరిచి అడుగు పెట్టరానిచోట్లల్లో అడుగుపెట్టాను. రాక్షస రతులు, సమష్టి సంభోగాలు, ఏక లింగ మైథునాలు-తిండీ, నీళ్ళూ, బ్రతుకూ పరమార్థమూ అంతా అదే అయినట్టుగా స్త్రీ పురుషులు కుక్కల్లా, పందుల్లా వ్యవహరించే వల్లకాటి నాగరికత అంతా అక్కడే వుంది. నాకెందుకో కాళ్ళు కంపించిపోతున్నాయి. ఒళ్ళంతా చెమటలు పోశాయి. కళ్ళగుండ్రున తిరుగుతున్నాయి. ఉన్నట్టుండి శవాల జాతరలో, ప్రేతాల కుంభమేళాలో, ఆటవిక దిగంబరుల పాశవిక ప్రవృత్తుల నడుమ నేను చిక్కుపడిపోయాను.

అప్పటికి తనకు కావలిసిన పుస్తకం ఒకటి యెన్నిక చేసినట్టున్నాడు కన్నారావు. వీరబాహుడికి కాటిసుంకం చెల్లిస్తున్నాడు.

'ఇక వెళదామా కన్నారావ్!' అన్నాను.

నా మాట ఆక్రోశంలా వినిపించిందేమో, చంద్రయ్య వులిక్కిపడ్డాడు.


"గురువుగారూ! ఇక్కడ కొన్ని పుస్తకాలుండాలి. చూశారా?" అంటూ పరుగెత్తుకొచ్చాడు.

నిజమే! అవి చాలా మంచి పుస్తకాలు. ఏ పబ్లిక్ లైబ్రరీలోనో వుండదగినవి. ఏ సాహిత్యాభిమాని పుస్తక సంచయంలోనో తావు చేసుకోదగినవి. పాపం, అకాలమరణంపొంది యిక్కడికి వచ్చినట్టున్నాయి.

"వెళదామా!" అన్నాడు కన్నారావు. అప్పటికే నేను మెట్టుదిగి రోడ్డుపైన వున్నాను

పదడుగుల దూరం నడిచాక రహస్యంగా నాతో అన్నాడు కన్నారావు. "మేష్టరుగారూ! కొట్టుక్రింద నేల మాళిగలాంటి దొకటుంది. దానినిండా పుస్తకాలే వున్నాయి. యెంతో నమ్మకమైన వాళ్ళకు గాని చంద్రయ్య వాటిని చూపించడు. మీకైతే అభ్యంతరముండదనుకుంటాను. చూస్తారా ఒకసారి...."

"ఓహో, సుప్తాసిక అన్నమాట! వద్దులే కన్నారావ్! వాటిని మనం నిద్ర లేపొద్దు. అవతల నాకింకొక అరగంటలో బస్సుంది" అంటూ వడిగా కదులుకున్నాను.



చురకలు :

## సినిమాలు-ప్రేక్షకులు

కోచింగు లేని మ్యాచిక
చప్పట్లు కొట్టే సన్యాసులు

అలిశెట్టి ప్రభాకర్